క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చేనేత నాయకులు

చౌటుప్పల్ : ఈ నెల 3న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న పద్మశాలీ శంఖారావం సభను జయప్రదం చేయాలని చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, అఖిలభారత పద్మశాలీ సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు బొల్ల శివశంకర్, యువజన విభాగం జాతీయ ఇన్‌చార్జ్ అవ్వారి భాస్కర్‌లు కోరారు. మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో గురువారం సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి పద్మశాలీలు పెద్ద సంఖ్యలో సభకు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, కైరంకొండ అమరేందర్, వర్కాల శ్రావణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన



సీసీరోడ్డు పనులు పరిశీలిస్తున్న కౌన్సిలర్లు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం నుంచి టూరిజం పార్కు వరకు చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, గుండు మధు, దేవరాయ కుమార్, కుడికాల బలరాం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయన్నారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పౌరహక్కులపై అవగాహన



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

అడ్డగూడూరు : మండల పరిధిలోని గోవిందాపురంలో గురువారం పౌరహక్కుల దినోత్సవాన్ని ఎంపీడీఓ చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, యాదయ్య పాండు, అధోని, రవిందర్, మల్లేష్, నాగరాజు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని రహదారి బంగ్లాలో గురువారం మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించరాఉ. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా మహ్మద్ ఖాజా, జిల్లా గౌరవ సలహాదారుడిగా మహ్మద్ ఇబ్రహీం, అధ్యక్షుడిగా మహ్మద్ ఇంతియాజ్, ప్రధాన కార్యదర్శిగా చిన్నబత్తిని మత్యాస్, కోశాధికారిగా ఖాజాపసియోద్దీన్, ఉపాధ్యక్షుడిగా నల్లవేణు, షానూర్, ఇస్తియాక్, సుజావుద్దీన్ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రషీద్, సీరిల్, రెహమాన్, ఫిరోజ్, ఇషాక్, మిస్బా తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు అందజేయాలి



మాట్లాడుతున్న గుండు వెంకటనర్సు

మోత్కూరు : అర్హులకే సంక్షేమ పథకాలు అందజేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మండలంలోని పాలడుగు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళిత బంధు, చేతి వృత్తిదారులకు బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలను షరతులు లేకుండా అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పిట్టల చంద్రయ్య, దడిపల్లి ప్రభాకర్, కొంపెల్లి గంగయ్య, చింతకింది సోమరాజ్, లక్ష్మణ్, ఆడెపు అంజమ్మ, ఆడెపు అంజయ్య పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

అడ్డగూడూరు : మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామంలో గురువారం విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. చిర్రగూడూరు గ్రామానికి చెందిన ఉప్పల అవిలేనుకు చెందిన పాడి గేదె బిక్కేరు వాగులో విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

అనుబంధాల రాఖీ వేడుక

జిల్లా వ్యాప్తంగా గురువారం రాఖీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రజాప్రతినిధులకు మహిళా నాయకురాళ్లు రాఖీలు కట్టారు. అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల రాకపోకలతో గ్రామాల్లో సందడి నెలకొంది. రాఖీల కొనుగోలుదారులతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి.

– సాక్షి, నెట్‌వర్క్



వలిగొండలో పోలీసులకు రాఖీలు కడుతున్న కస్తూరిబా పాఠశాల విద్యార్థినులు



సంస్థాన్ నారాయణపురం: ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న మహిళలు



భువనగిరిటౌన్ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి రాఖీ కడుతున్న ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి



ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రాఖీ కడుతున్న మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంజుల



భువనగిరిటౌన్ : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి రాఖీ కడుతున్న మహిళలు



చౌటుప్పల్ : ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి రామేశ్వరి



యాదగిరిగుట్ట : గొంగిడి మహేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న బీఆర్ఎస్ నాయకురాలు



మోత్కూరు : ప్రీతమ్‌కు రాఖీ కడుతున్న యువతి



రామన్నపేట : ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రాఖీ కడుతున్న ఎంపీటీసీ వనం హర్షిని



భువనగిరిటౌన్ : సహృదయ అనాథాశ్రమంలో..

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



గుండాల : బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యుడు రుద్రోజు ఆంజనేయులు, యాకయ్య, రాజు, శీలాకుమార్, ఇందిరాల శ్రీను గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పలయ్య, ఉప్పలయ్య, శేఖర్, రాములు, శోభన్‌బాబు పాల్గొన్నారు.

భువనగిరి : వలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో భిక్షపతి, ఉపసర్పంచ్ నర్సింహ, భిక్షపతి, శంకరయ్య, రమేష్, విష్ణు, నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట రూరల్: హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కనకం రవి అన్నారు. గురువారం మండలంలోని దాతరపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు మంద శంకర్, బూడిద జానీ, మాటూరి మధు, నవీన్, హేమేష్, అరవింద్, నరేష్, మాటూరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల మహోత్సవం



చౌటుప్పల్ : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మద్దెలమ్మ దేవాలయ వార్షిక బోనాల వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, శివసత్తుల విన్యాసాలతో స్థానిక బొడ్రాయి నుంచి బోనాలతో ఊరేగింపుగా దేవాలయానికి చేరుకున్నారు. ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, తాడూరి పరమేష్, గోశిక స్వామి, కరుణాకర్, గుర్రం నర్సింహ, గోశిక రవీందర్, వనిత, వనం జయశ్రీ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో గురువారం ముత్యాలమ్మ బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామస్తులు బోనాలతో డప్పుచప్పులతో వెళ్లి ముత్యాలమ్మ ఆలయంలో మొక్కులు మొక్కుని బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ఎంపీటీసీ గోరిగే నర్సింహ, రేహాన్, మాజీ సర్పంచ్‌లు నకిరేకంటి మొగులయ్య, మధుబాబు, నాయకులు నర్సింహ, అశోక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట: వెల్లంకిలో..

వెల్లంకిలో..
మండలంలోని వెల్లంకి గ్రామంలో గురువారం మద్దెలమ్మ బోనాల పండగను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను డప్పు చప్పులతో తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొంగర జానయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పురుషోత్తం, పద్మశాలి సంఘం కార్యదర్శి అంకం మురళినేత, ఈపూరి సత్యనారాయణ, కోశాధికారి ఆనందాసు అరుణ, వనం వెంకటేశం, సత్యనారాయణ, దామోదర్, రామ్మోహన్, బాబురావు, వెంకటేశం పాల్గొన్నారు.

ఆలయాల్లో సామూహిక గాయత్రీ మాలధారణ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గాయత్రీ పూజ, సామూహిక గాయత్రీ యజ్ఞోపవిత ధారణ (జంధ్యాలు) కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల, పట్టణ పద్మశాలి సంఘాల అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పోచం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పట్టణంలోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో గురువారం శ్రీ లక్ష్మీనారాయణ భజన మండలి ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీహయగ్రీవస్వామి హోమం నిర్వహించారు. అనంతరం గాయత్రీధారణ, రక్షాబంధనం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు అంకం యాదగిరి, జోగు బుచ్చిబాబు పాల్గొన్నారు. మార్కండేశ్వరస్వామి దేవాలయంలో పద్మశాలీలు సామూహిక గాయత్రి మాలధారణ చేశారు. అంతకుముందు దైవజ్ఞ యజ్ఞం, భావనారుషి, భద్రావతి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ధర్మకర్తలు పాల్గొన్నారు. శ్రీ మద్దెలమ్మదేవి, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గాయత్రీ యజ్ఞం కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు రుద్ర చెన్నకేశవులు, బల్లా దుర్వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని మార్కేండేయ దేవాలయంలో గాయత్రీ యజ్ఞాన్ని గురువారం పద్మశాలీ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు బింగి నర్సింహులు, బేతిరాములు, రేగోటి వెంకటేష్, చింతకింది సిద్దులు, వెంకటేష్, మురళి, అశోక్, శ్రీనివాస్ పద్మశాలీలు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : గాయత్రీ యజ్ఞంలో పాల్గొన్న పద్మశాలీలు

రామన్నపేట: మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం పద్మశాలీలు సాముహిక గాయత్రిధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కేండేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్లా వెంకటేశం, వనం అంజయ్య, కొంగరి నర్సింహ, రచ్చ యాదగిరి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రేణికుంట, రాజాపేట, రఘునాథపురం గ్రామాల్లో గురువారం పద్మశాలీలు సామూహిక యజ్ఞోపవీత (జంధ్యం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భక్తమార్కండేయ, శ్రీ పుట్టహనుమాన్, శివాలయాల్లో సామూహికంగా యజ్ఞోపవీత ధారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు గాడిపల్లి శ్రవణ్, ఆడెపు శ్రీశైలం, బిర్రు సుదర్శన్, బాలకిషన్, శ్రీనివాస్, కిషన్, వెంకటేశం, కటుకం వెంకటేశం, నారాయణ పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం : గాయత్రీ యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని శ్రీ మార్కెండేశ్వర స్వామి దేవాలయంలో గురువారం గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేలు, గంజి వెంకటేశం, వెంకటేశం, నర్సింహ, అంజయ్య, యాదగిరి, లక్ష్మయ్య, వెంకటేశం, ఉమా శంకర్, రాజరత్నం, అంజయ్య పాల్గొన్నారు.



మోత్కూరు : గాయత్రీ మాలధారణలో పాల్గొన్న పద్మశాలీలు



రామన్నపేట : సామూహిక గాయత్రీధారణ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలీలు



రాజాపేట : మాలధారణ చేస్తున్న పద్మశాలీలు

కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని మొరిపిరాల, కొరటికల్ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు సామ తిరుమలరెడ్డి, కోల సత్తయ్యలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ఉప సర్పంచ్ చీర బోయిన స్వామి, నాయకులు దారం అంజనేయులు, సైదులు, శ్రీనువాస్ పాల్గొన్నారు. మండలంలోని రాయిపల్లికి చెందిన జెట్ట సాగర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 45వేల చెక్కును గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల సుమతి, రైతు సమితి జిల్లా సభ్యుడు కోరె భిక్షపతి పాల్గొన్నారు.



ఆత్మకూరు (ఎం) : సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న నాయకులు

గుండాల : మండలంలోని గుండాల, తుర్కలశాపురం, వెల్మజాల, మరిపడిగ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, ఎండీ.కలీల్, సర్పంచ్ భిక్షమయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగూరి మల్లయ్య, ఉప సర్పంచ్ గణేష్, మత్స్యగిరి, వెంకటేష్, అనిల్, రాములు, శోభన్‌బాబు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన షేక్ గుంశ, సమీనాలకు గురువారం ఏజీఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ.10 వేల ఆర్థికసాయాన్ని ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. మొగిలిపాక గ్రామానికి చెందిన మల్లమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పంజాల రామాంజనేయులు సమకూర్చిన రూ. 10 వేలను, బోలుగుల నర్సింహా మృతిచెందడంతో వారి కుటుంబానికి రూ. 5 వేలు, అదే గ్రామానికి చెందిన చలిచీమల స్వామి అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి 5 వేల చొప్పున కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పబ్బు ఎల్లయ్య, మామిడి సతి రెడ్డి, యాస అంజి రెడ్డి,రచ్చ యాదగిరి,నరేంద్ర చారి,జడిగే నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఒకే గదిలో మూడు శాఖలు

భువనగిరిటౌన్: ఒకే గదిలో మూడు ప్రభుత్వ శాఖల కార్యకలాపాలు సాగిస్తున్నారు. కలెక్టరేట్‌లోని రూం.నంబర్ ఎస్– 17లో బీసీ సంక్షేమం, ఎస్సీ సంక్షేమం, జిల్లా ఆడిట్ అధికారి కార్యాలయాలు ఏర్పాటు చేశారు. మూడు శాఖల్లో 40 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో రికార్డులు పెట్టుకునే అల్మారీలు అడ్డుగా పెట్టుకుని క్యాబిన్లుగా విభజించుకున్నారు. ప్రస్తుతం బీసీ బంధు లబ్ధిదారులు కార్యాలయానికి వస్తున్న నేపథ్యంలో ఏ క్యాబిన్ వద్దకు వెళ్లాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. నూతన కలెక్టరేట్ నిర్మించినా సరిపోను గదులు లేక ఆయా శాఖల అధికారులు ఇబ్బందులు పడుతున్నారు.



ఒకే గదిలో విధులు నిర్వహిస్తున్న మూడు శాఖలకు సంబంధించిన ఉద్యోగులు

నిరసన దీక్షకు తరలిరావాలి

మోత్కూరు : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అవినీతి, అక్రమాలను నిరసిస్తూ శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న అవినీతి నిరసన దీక్షకు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా పిలుపునిచ్చారు. గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన దీక్ష పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో తొమ్మిదేళ్లుగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అవినీతి, అక్రమాలను పెద్ద ఎత్తున నిరసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు గౌరు శ్రీనివాస్, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, అంజయ్య, పోచం సోమయ్య, బీరప్ప, తిరుమలేష్, వెంకన్న, మహేష్, శ్రీను, రాములు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

పండుగ వేళ.. ప్రయాణికుల రద్దీ



బస్టాండులో కిటకిటలాడుతున్న ప్రయాణికులు

చౌటుప్పల్ : రాఖీ పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో చౌటుప్పల్ బస్టాండ్ గురువారం ప్రయాణికులతో కిటకిటలాడింది. బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాల్లో కిక్కిరిసి, నిల్చొని ప్రయాణాలు సాగించారు. కొంతమంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. అదే విధంగా పట్టణంలో రద్దీగా ఎక్కువగా ఉండడంతో జాతీ య రహదారిపై ఇరుమార్గాల్లో వాహనాలు బారులుదీరాయి. దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

అర్హులైన బీసీలందరికీ బీసీబంధు ఇవ్వాలి

తుర్కపల్లి: అర్హులైన బీసీలందరికీ బీసీబంధు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బీసీబంధు పథకం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని ఆరోపించారు. ఆర్థికంగా బలంగా ఉన్న కుటుంబాలకు బీసీ బంధు అమలు చేస్తు పథకాన్ని పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. రెక్కడితే గానీ డొక్కడని అర్హులైన కుటుంబాలకు బీసీ బంధు ఇవ్వకపోవడం దారుణమన్నారు. సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో అర్హులను ఎంపిక చేయడంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు. ప్రభుత్వం తీరు మారకపోతే అర్హులైన బీసీబంధు లబ్దిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, బాలక్రిష్ణ, యాదగిరి, వెంకటస్వామి, సురేశ్, శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

భువనగిరిటౌన్ : పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందరెడ్డిలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు మణిశర్మ, వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, తాడూరి భిక్షపతి, వెల్దుర్తి రఘునాథ్, నరాల శంకర్, కందికొండ సహదేవ్, చిన్న గారి బలరాం, రామాంజనేయులు,దశరథ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

జంగ సురేష్‌కు సన్మానం

మోత్కూరు : దళిత యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన జంగ సురేష్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత జాతి అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కారుపోతుల వెంకన్న గౌడ్, గడ్డం లక్ష్మయ్య, అవిశెట్టి కిరణ్, నిమ్మల శ్రీనివాస్, జంగ నాగయ్య, కందుకూరి నర్సింహ్మ, గడ్డం సోమనర్సయ్య, జంగ సైదులు, గడ్డం మల్లేష్, చిప్పలపల్లి రమేష్, ఎండీ.సమీర్, ఉయ్యాల అంజయ్య, ఉప్పలయ్య, సంతోష్, జిట్ట నరేష్, శ్రీను, సోమరాజ్, వల్లపు రాజు పాల్గొన్నారు.

డాక్టర్ బోయిని విజయప్రసన్నకు..

చౌటుప్పల్ : మెడికల్ పీజీ పీడియాట్రిక్ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ బోయిని విజయ ప్రసన్నను గురువారం 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజభాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసోజు గోవర్ధన్‌చారి, లింగాచారి, గుర్రం వెంకటేశం, చింతల సాయిలు, మెట్టు రామచంద్రారెడ్డి, ఒర్సు రాజు, కాసోజు మధు, కిరణ్, చింతల శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.